## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 8 | volume: 1 , Issue: 8 | మంగళవారం 5 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సొరెన్ కన్నుమూత

- హేమంత్ సొరెన్ ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన ప్రధాని మోదీ...
- అనారోగ్యంతో ఢిల్లీలోని గంగా రామ్ ఆసుపత్రిలో తుదిశ్వాస...
- ఆసుపత్రికి వెళ్లి నివాళులర్పించిన ప్రధాని నరేంద్ర మోదీ...
- హేమంత్ సొరెన్ కు పరామర్శ...



తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సొరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 'గురుజీ'గా పేరుగాంచిన ఆయన మరణంతో ఝార్ఖండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. శిబూ సొరెన్ మరణవార్త తెలియగానే ప్రధాని మోదీ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ శిబూ సొరెన్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను, ముఖ్యంగా కుమారుడు హేమంత్ సొరెన్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీటిపర్యంతమైన హేమంత్‌ను ప్రధాని మోదీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. శిబూ సొరెన్ మరణం తీరని లోటని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమం కోసమే శిబూ సొరెన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ సేవలకు ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో సొరెన్ కుటుంబానికి, ఆయన అనుచరులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.


## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

### ఒక్క గంటలోనే 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు



హైదరాబాద్‌లో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వాన కురిసింది. ఒక్క గంటలోనే 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బంజారాహిల్స్ రోడ్ నెం. 1లో వాహనాలపై భారీ చెట్టు కూలిపోయింది. పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉప్పల్, రామంతపూర్, నాచారం, తార్నాక, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో భారీ వర్షం దంచికొట్టింది. గంటకు 30 నుంచి 40 కి.మీ.వేగంతో గాలులు వీచాయి. అప్రమత్తమైన హైడ్రా, జీహెచ్ఎంసీ బృందాలు సహాయక చర్యల కోసం రంగంలోకి దిగాయి. షేక్‌పేట్‌లో అత్యధికంగా 7.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఆసిఫ్‌నగర్‌లో 5.3, ఖైరతాబాద్‌లో 5 సెం.మీ. వర్షపాతం నమోదైంది. పంజాగుట్ట-మాసాబ్‌ట్యాంక్ రోడ్డులో ట్రాఫిక్ ట్రామ్ ఏర్పడింది. రాజ్‌భవన్ సమీపంలో రోడ్లపై మోకాలిలోతు నీరు నిలిచిపోయింది. మరింత భారీ వర్షసూచన ఉండటంతో ఉద్యోగులకు సేఫ్టీ గైడ్‌లైన్స్ జారీచేసింది పోలీసు శాఖ. దశలవారీగా ఇళ్లకు బయల్దేరారని సూచించింది. రేపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది, గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం కూడా ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది.

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి కీలక ప్రకటన..!



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినప్పుడు, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదని, పూర్తిగా బీసీలకే రిజర్వేషన్లు ఇస్తే తాము పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మరని ఆయన అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరాలు



దోమ కాటువల్ల వచ్చే డెంగ్యూ జ్వరం సోకితే అప్రమత్తత చాలా అవసరం అంటున్నారు నిపుణులు. డెంగ్యూ వ్యక్తులు సరైన వైద్య పరీక్షలు చేయించుకుని, సమయానుకూలంగా చికిత్స తీసుకోవాలని చెబుతున్నారు. డెంగ్యూ జ్వరం ఎడిస్ ఈజిప్టి అనే దోమ కాటు ద్వారా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్.దోమలు ఎక్కువగా ఉదయం, సాయంత్రం సమయంలో దాడి చేస్తాయి. ఈ దోమలు నీరు నిల్వ ఉన్న స్థలం, చెత్త, డ్రైనేజీ ప్రాంతాల్లో ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. ఇది ప్రాణాంతకమవుతుంది కాబట్టి, తగు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచిస్తున్నారు. .డెంగ్యూ జ్వరం సోకిన తర్వాత నాలుగు నుంచి 10 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. ఇందులో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, కళ్ల వెనుక నొప్పి, చర్మంపై దద్దుర్లు, వాంతులు, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన డెంగ్యూ హెమరాజిక్ ఫీవర్‌లో ముక్కు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, రక్తపోటు తగ్గడం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వంటివి జరిగి ప్రాణాంతకం కావచ్చు అంటున్నారు వైద్యులు. లక్షణాలు కనిపించిన వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కోరుతున్నారు. డెంగ్యూ నిర్ధారణకు యాంటిజెన్ టెస్ట్, యాంటీబాడీ టెస్ట్ చేయిస్తారు. చికిత్సలో పూర్తి విశ్రాంతి తీసుకోవాలని చెబుతున్నారు. ఎక్కువగా నీరు తాగాలి.వంటి ద్రవణాలు తీసుకుంటూ ఉండాలి. వైద్యుల సలహా మేరకు జ్వరం, నొప్పి ఉన్నప్పుడు సూచించిన మాత్రలు తప్పనిసరిగా వాడాలి.


# మూడేళ్లలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది

- సుందిళ్ల బ్యారేజ్‌లలో సైతం పగుళ్లు వచ్చాయి...
- అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపాటు...
- అసెంబ్లీలో చర్చించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటాం...
- సీఎం రేవంత్ రెడ్డి...




హైదరాబాద్ : అవినీతి, ఆశ్రిత పక్షపాతంతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మూడేళ్లలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లలో సైతం పగుళ్లు వచ్చాయన్నారు. రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్ట్ నిర్మాణాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కేబినెట్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సైతం లోపాలున్నాయని ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని వివరించారు. వీటిలో ప్లానింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలున్నాయని తేలిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ ప్రాజెక్టుల నిర్మాణంపై విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో స్పష్టం చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు సహా అనేక మందిని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించిందని తెలిపారు. 16 నెలల విచారణ అనంతరం 665పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేశారని చెప్పారు. ఈ కమిషన్ రిపోర్ట్‌పై అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేశామన్నారు. ఊరు,పేరుతోపాటు చివరకు అంచనాలు సైతం మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని స్పష్టం చేశారు. ఆ క్రమంలో అన్ని పార్టీల అభిప్రాయాలు, సూచనలు సైతం తీసుకుంటామని పేర్కొన్నారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రజా ప్రతినిధులకు ఈ కమిషన్ నివేదిక అందజేస్తామన్నారు. అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్ప వచ్చునని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



భారత సైన్యం, దేశ భద్రతపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. "మీరు నిజమైన భారతీయులైతే ఇలాంటి వ్యాఖ్యలు చేయరు" అంటూ ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించిందంటూ రాహుల్ చేసిన ఆరోపణలకు సంబంధించి దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. "మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారు? 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసు?" అని రాహుల్ గాంధీని ఉద్దేశించి ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికింది. 2022 డిసెంబర్‌లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. గల్వాన్ ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్ రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట కల్పించింది. అయితే, ఆయన చేసిన వ్యాఖ్యల తీరును మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ నాయకులు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4( మన వార్త ప్రతినిధి )**

సోమ వారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన యువత



**మల్యాల, ఆగష్టు 04(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బూస అంజయ్య కుటుంబ సభ్యులకు నేతాజీ యూత్ క్లబ్ తరపున సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల దుబాయిలో మృతి చెందిన అంజయ్య కుటుంబ సభ్యులకు అండగా నిలవడానికి రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కుక్కల మధు తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు నేతాజీ యూత్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రధర్, యాళ్ల అనిల్, వంశీ, మనోజ్, మల్లేశం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్ లకు దరఖాస్తులు ఆహ్వానం




**జహీరాబాద్, ఆగష్టు 4 (మన వార్త):**

పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్ ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రంజోల్ ప్రిన్సిపాల్ కె సువర్ణలత పత్రికా ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి రంజోల్ లో గల పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విధ్యా సవత్సరానికి మిగిలిన డిప్లమా ఇంజనీరింగ్ కోర్సులకు అర్హత కలిగిన పదవ తరగతి ఉత్తీర్ణులై, పాలిసెట్ 2025 లో అర్హత సాధించని అభ్యర్థులు ఈ నెల 5, 6, 7 వ తేదీలలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఆగష్టు 7 న నిర్వహించబడు నని వివరించారు. అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాల్స్ కాపీల తో, తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ సూచించిన ఫీజును తక్షణమే చెల్లించేలా సిద్దంగా ఉండాలన్నారు. పూర్తి వివరాలకు యం నాగరాజు 97046 71915, ఎస్ ప్రవీణ్ కుమార్ 94408 82884 లను సంప్రదించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**చిన్న శంకరంపేటఆగస్టు 4(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని జీకే వైర్ పరిశ్రమ సమీపంలో సోమవారం ఉదయం ఒక మగ వ్యక్తి మృతదేహం ఉన్నదని పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు, పంచనామ నిర్వహించి విచారణ చేపట్టి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, ఈ సందర్భంగా చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ సమాచారం మేరకు జీకే వైర్ పరిశ్రమ సమీపంలో ఒక మృతదేహం ఉన్నదని సమాచారం రావడంతో సంఘటన చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలిస్తున్నట్లూ తెలిపారు, మతిస్థిమితం లేని మృతదేహంగా గుర్తించడం జరిగిందని మృతుడు ఎవరనేది ఎవరైనా గుర్తిస్తే స్థానిక పోలీసులను సంప్రదించాలని ఆయనహాౌతెలిపారు,

## నగరం గ్రామంలో గ్రామసభ నిర్వహించిన అధికారులు



**నిజాంపేట ఆగస్టు 4 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభలో గ్రామ పంచాయతీ వరిధిలో ఉన్న అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ వారు వారికి సంబంధించిన 2023- 24 డేటా ను గ్రామ సభలో చదివి వినిపించారు. అనంతరం వర్షాకాలం దృష్ట్యా మాన్సూన్ హెల్త్ క్యాంప్ ను ఏర్పాటుచేసి బీపీ,షుగర్,జ్వరము, మోకాళ్ల నొప్పులు,దగ్గు, తదితర వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ఏఎన్ఎం నిర్మల,ఏం ఎల్ హెచ్ పీ సౌజన్య,ఆశ వర్కర్ స్వప్న, అంగన్వాడీ టీచర్ స్వప్న, ఉపాధ్యాయులు వెంకటేష్, ఏఈఓ శ్రీలత,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు కాదు... మారాల్సింది మతోన్మాదుల..?




**- తెలంగాణలో అధికారం కోసం బిజెపి కలలు కంటుంది..**
**-రాంచందర్రావుది అవగాహన లేని మాటలు..**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎప్పుడు కమ్యూనిస్టుల కిల్లానే..**
**- సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు ..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4( మన వార్త ప్రతినిధి)**

మారాల్సింది కమ్యూనిస్టులు కాదని మతోన్మాదులేనని మతం పేరుతో దేశాన్ని అదోగతి పాలు చేస్తున్న -బిజెపి వైఖరిలో మార్పు రావాలని తెలంగాణలో అధికారం పగటి కలలే అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండె పిన్ని వెంకటేశ్వర్లు తెలిపారు. బిజెపి అధ్యక్షులు రాంచందర్రావు అవగాహన లేకుండా మాట్లాడుతూ కలల ప్రపంచంలో ఊగుతున్నారని తెలంగాణలో బిజెపికి అధికారం రావడం కల్లా అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సిపిఐ జిల్లా సమితి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. కమ్యూనిస్టులు మారాలని రాంచందర్రావు కోరుతున్నారని ఎందుకు మారాలని ప్రశ్నించారు. పేదల పక్షాన సంక్షేమం, హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు -నిర్మిస్తున్నామని దేశ పరిరక్షణ కోసం కమ్యూనిస్టులుగా పోరాడుతున్నామని ఆయన తెలిపారు. పేదల పక్షాన ఉన్న కమ్యూనిస్టులు మారాలా లేక ఈ దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతున్న బిజెపి మారాలో తేల్చుకోవాలని ఆయన -సూచించారు. ఆర్థిక అంతరాలు పెంచి ఈ దేశాన్ని బిజెపి అస్థిరత వైపు తీసుకుపోతుందని మతం సాకుగా చూపి దేశ ప్రజలను వీడదీస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి మారకపోతే ప్రజలే మారుస్తారని దేశ రాజకీయాలు ఎల్లకాలం ఒక రీతిగా ఉండవని దశాబ్దాలు ఏలిన వారు సైతం ప్రజా తీర్పుకు తల వంచక తప్పలేదన్నారు. కమ్యూనిస్టుల పట్ల కనీస అవగాహన లేని రాంచందర్రావు ఏదేదో మాట్లాడుతున్నారని అది పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం జిల్లా మాట్లాడే ముందు ఓసారి కమ్యూనిస్టుల పోరాటాలను, త్యాగాలను గుర్తు తెచ్చుకుంటే బాగుండేదని తెలిపారు. భారత దేశ సమాజంలోనే అత్యంత చైతన్యవంతమైన ప్రజలు తెలంగాణ ప్రజలని ఈ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టాలని బిజెపి కలలు కంటుందని అవి నెరవేరబోవని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో వర్గాలుగా ఏర్పడి కొట్టుకుంటున్నారని అంతర్గత విబేధాలను బిజెపి రాంచందర్రావు -సరి చూసుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. దేశంలో మతం పేరుతో తెలంగాణలో ఆ పార్టీలోనే అంతర్గత కుల కొట్లాటలతో సతమతమవుతున్నారని ఇక తిరోగమనమే కానీ బిజెపికి పురోగమనం లేదని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఒక ప్రజా ప్రతినిధి కూడా గెలవలేని పరిస్థితి ఉందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు మతోన్మాదుల శక్తులకు పడిపోరని తెలిపారు. ఇప్పటికైనా బిజెపి కార్పొరేట్లను వదిలి మత రాజకీయాలు మాని ప్రజల పక్షాన ఆలోచన చేస్తే -మంచిదనిహౌఆయన తెలిపారు.

## వినాయక స్టోన్ క్రషర్ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**రామాయంపేట ఆగస్టు 4 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేసే విధంగా పనిచేస్తామని, రెండు రాష్ట్రాలలో తన సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు, రామయంపేటలో ఏసు గారి రాజేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్టోన్ క్రషర్ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు, ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను స్టోన్ క్రషర్ యజమాని ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు, కోమటిపల్లి తండాకు సంబంధించిన బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని తండావాసులు మైనంపల్లి హనుమంతరావును కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది మాటలలో కాకుండా చేతులలో చేసి చూపిస్తామని మైనంపల్లి హనుమంతరావు కుటుంబం అంటే మాటలతో కాకుండా చేతులలో చేసి చూపిస్తామని, ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులే కాకుండా తమ సొంత డబ్బులు ఖర్చు చేస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు, రెండు రాష్ట్రాలలో సైతం మైనంపల్లి సేవలు కొనసాగుతున్నాయని గత 20 30 సంవత్సరాల నుండి తన సొంత డబ్బులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టిపిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, సుందర్ సింగ్, చిలుక గంగాధర్,మాజీ ఎంపీటీసీ నాగులు, చప్పేటముత్యం రెడ్డి,ఎనిశెట్టి అశోక్, మహేందర్ రెడ్డి, సానా సత్యనారాయణ, రాజు రెడ్డి,గోపాల్ రెడ్డి, జీవన్, రాజాసింగ్, బాలు, సాగర్, దామోదర్, అశ్విని శ్రీనివాస్,

# ఉద్యమ నాయకురాలు జాడీ మంజులకు పరామర్శ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4( మనవార్త ప్రతినిధి(**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైటర్ బస్తి నందు జాడి మంజుల ఉద్యమ నాయకులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు.గత కొంతకాలంగా గుండె కాలేయ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్ మహావీర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉన్నట్టు తెలిసిన సమాచారం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు, జాడి మంజులను కలిసి ఆమెను ఆరోగ్య సమాచారం తెలుసుకుని పరామర్శించినారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ జాడి మంజుల ఎన్నో ప్రగతిశీల ఉద్యమాలు చేసిందని ఈ సమాజ స్త్రీల మార్పుకు తన వంతు ఆమె కృషి చేసిందని ఇటువంటి పరిస్థితి రావడం బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాడి మంజులకు ప్రెస్ క్లబ్ తరపున కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ జాయింట్ సెక్రెటరీ ముత్యాల రాజేష్, జక్కుల ఫాల్గుణ కత్తి బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దుబ్బాక పలు మండలాల ముఖ్య నాయకులతో అభివృద్ధి పనుల గురించి చర్చిస్తున్న

# తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి శ్రావణ్ కుమార్ రెడ్డి



**దుబ్బాక 4 మనవార్త ప్రతినిధి బి భూషణంగౌడ్**

డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి దౌల్తాబాద్ మండల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దశరథ రెడ్డి మండల సీనియర్ నాయకులు బాలకృష్ణ. మండల్ నాయకులు బండారు సతీష్ గౌడ్ దుద్దెడ స్వామి కర్రే ఎల్లం పరకాల క్రిష్ణ తిమ్మక్పల్లి ఆనందం శంకర్ రాయపోల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సత్తు గారి రవీందర్ రెడ్డి మండలాల్లో కార్యకర్తలతో కలిసి గ్రామా ల్లో పలు అభివృద్ధి పనులను చర్చించి కొత్త రేషన్ కార్డుల గురించి తెలుసుకొని గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని దౌల్తాబాద్ రాయపోల్ చేగుంట మండలాల్లో పర్యటించారు

# రేషన్ కార్డు పంపిణీతో పేదప్రజల కుటుంబాలలో సంతోషం



**దుబ్బాక 4మనవార్త ప్రతినిధి భూషణంగౌడ్**

రాయపోల్ 4 రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం అని రాయపోల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీఅధ్యక్షులు సత్తుగారి రవీందర్ రెడ్డి అన్నారు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైనవారు పది ఏండ్ల నుండి ఎదురు చూడగా కొత్త రేషన్ కార్డుల పంపిణి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని తెలిపినారు కొత్త రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అర్హులైనటువంటి వారికి రేషన్ కార్డు అప్లై చేసుకున్న మూడు రోజులలో రేషన్ కార్డు వచ్చేస్తుందని సంతోషంహౌవ్యక్తం చేసారు.

## చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**-అధ్యక్షులుగా ఎన్నికైన కరణం నర్సింలు..**

**చేగుంట ఆగస్టు 4 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు నేడు చేగుంట మండల కేంద్రం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం లో ఏకగ్రీవంగా జరిగాయని ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన రామాయంపేట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకర్ తెలిపారు. చేగుంట మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కరణం నర్సింలు,ఉపాధ్యక్షులుగా నారాయణరెడ్డి,షబ్బీర్ ఉన్నీస,ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాష్,కోశాధికారిగా మహిపాల్ రెడ్డి,అసోసియేట్ ప్రెసిడెంట్ గా వ్యాకల చక్రపాణి,కార్యదర్శిగా సత్యనారాయణ,కార్యనిర్వహక కార్యదర్శిగా వీరమని,ప్రచార కార్యదర్శిగా రాజేశ్వర్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా ఎన్నికైన కరణం నర్సింలు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి 2006 నుండి ఇప్పటివరకు ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్న0దుకు ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదులు అని,ఈ మూడు సంవత్సరముల పీరియడ్ లో సంఘ భవనం ముందు ఖాళీ స్థలం లో అందరి సహాయ సహకారాలతో 4 కమర్షియల్ షటర్లు కట్టిస్తామని,విశ్రాంత ఉద్యోగులకు అన్ని వేళల అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తానని అన్నారు.జిల్లా అధ్యక్షులు జగదీశ్చంద్ర మాట్లాడుతూ చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘ కమిటీ రాష్ట్రం లోనే ఆదర్శ ప్రాయమని పది సంవత్సరాల క్రితం సంఘ భవనాన్ని నిర్మించుకున్న ఖ్యాతి వీరికి దక్కుతుందని,వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మండల కేంద్రం లో స్వంతంగా భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని,వీరి ఐక్యమత్యం అందరికీ ఆదర్శప్రాయమని,ప్రతిసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అన్ని మండలాల్లో సాధ్యం కాదని వీరిని ఆదర్శంగా తీసుకొని అన్ని మండలాల్లో ఏకగ్రీవం అయ్యేటట్టు చూడాలన్నారు. వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, ఉపాధ్యక్షులు కామిశెట్టి రాములు,ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్,కోశాధికారి గోలీ కుమార్,కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

## రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక



**దుబ్బాక 4 మన వార్త ప్రతినిధి బి భూషణంగౌడ్**

భూంపల్లిఅక్బర్పేట్ 4 రేషన్ కార్డు అనేది పేదలఆత్మగౌరవం అని భూంపల్లి అక్బర్పేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలనర్సాగౌడ్ అన్నారు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైనవారు పది ఏండ్ల నుండి ఎదురు చూడగా కొత్త రేషన్ కార్డుల పంపిణి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని తెలిపినారు కొత్త రేషన్ కార్డులు వచ్చిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అర్హులైనటువంటి వారికి రేషన్ కార్డు అప్లై చేసుకున్న మూడు రోజులలో రేషన్ కార్డు వచ్చేస్తుందని సంతోషంహావ్యక్తం చేసారు.

## రెడ్డి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక 4 మన వార్త ప్రతినిధి భూషణంగౌడ్**

అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజిపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయలతో రెడ్డి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ కూతురుకి అన్నప్రాసన





**కమలాపూర్ ఆగస్ట్ 04 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయు ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ కూతురు అన్నప్రాసన కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామంలో స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్లు పబ్బు కవిత, బొంకూరి రజిత ఆధ్వర్యంలో అన్నప్రాసన చెయ్యడం జరిగిందని అంగన్వాడి టీచర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ అంగన్వాడి సెంటర్ లో నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పిల్లలకు విటమిన్స్, ప్రోటీన్స్, అధికంగా ఉండే ఆహారం అందిస్తున్నామని వారు తెలిపారు. చిన్నపిల్లల ఆరోగ్యమే ముఖ్యంగా అంగన్వాడి సెంటర్లు పనిచేస్తున్నాయని , ప్రతీ గ్రామంలో తల్లిదండ్రులు తప్పకుండా అంగన్వాడి సెంటర్ లో తమ పిల్లలను చేర్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా కనకం రాధమ్మ, పెర్క ధరణి, గ్రామస్తులు, తదితరులుహాపాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు



**హసన్ పర్తి ఆగస్టు 04(మనవార్త ప్రతినిధి):**హసన్ పర్తి ఎంపిడిఓ గా నూతనంగా పదవి భాద్యతలు స్వీకరించిన చంద్రగిరి రవి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి. శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలుకడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిఓ కట్ల కరుణాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్,కారోబార్,బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం,జిల్లా జేఏసీ అద్యక్షులు తగరం శివ,పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు మేడ యాదగిరి,ఉపాధ్యక్షులు ప్రభ, ప్రధాన కార్యదర్శి హరిత,కోశాధికారి హేమలత, మండల గౌరవ అధ్యక్షులు రవీందర్,తిరుపతి,తబ్సుం, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై ఇల్లు నిర్మాణానికి సహకరిస్తున్న అధికారులపై పిర్యాదు...

**జహీరాబాద్, ఆగష్టు 4 (మన వార్త):** గ్రామ పంచాయితీ రొడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తి పై ప్రజావాణి లో గొల్ల కృష్ణ మూర్తి పిర్యాదు చేశాడు. జహీరాబాద్ మండలం ఆనెగుంట పరిధిలో పంచాయతీ రోడ్ పై గొల్ల పండరి తండ్రి నాగన్న అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపట్టారని, గ్రామ కంఠము రోడ్డు పై అక్రమ నిర్మాణాన్ని సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పిర్యాదు చేశాడు. పంచాయతీ కార్యదర్శి ఎంపీడీఓ, ఆర్డీవో, డిపివో లకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పైగా మీ ఊళ్లో చాలామంది ఇల్లు ఇలానే కట్టారుగా, ఇంకా చాలామంది కడుతున్నారని ఫిర్యాది తో గ్రామ కార్యదర్శి అన్నట్లు తెలిపారు. ఎంపీడీఓ ను సంప్రదించగా మీరు మీరు ఏమైనా చేసుకుండి మాకు సంబంధం లేదు అని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపి, రోడ్ పై కబ్జా చేస్తున్న వ్యక్తి పై, పంచాయతీ కార్యదర్శి పై, స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ పై, విచారణ చేసి న్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి




**-ఏభిఎన్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్..**

**హానుమకొండ ఆగస్ట 04(మనవార్త ప్రతినిధి):**తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు సోమవారం ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ చౌరస్తా లో విద్యార్థులతో కలిసి ధర్నా ధర్నా చేయడం జరిగింది అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో జరిగిందని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు పూర్తిగా అన్యాయం చేయడం జరుగుతుందనీ మంద నరేష్ అన్నారు విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ నియమించాకపోవడం చాలా బాధాకరమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖలకి మంత్రిలను నియమించుకొని కేవలం ఒక్క విద్యాశాఖకి మాత్రమే మంత్రినీ నియామంచకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపక్షాన లేడని తేలిపోయిందనీ మంద నరేష్ అన్నారు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు అదేవిదంగా ప్రభుత్వ జూనియర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని అన్నారు ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం చేయాలనీ అన్నారు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు చదువులు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయలేదు కాబట్టి విద్యార్థులే ఫీజులు కట్టాలని ప్రైవేట్ యాజమాన్యలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు విద్యార్థుల ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేయడం జరుగుతుందనీ మంద నరేష్ అన్నారు అదేవిదంగా గురకులాలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజాన్ అవ్వడంతో కొంతమంది విద్యార్థులు సైతం ప్రాణాలను కోల్పోతున్న కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాకపోవడం చాలా సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాకపోవడం చాలా బాధాకరం అని అన్నారు జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు పరిమిషన్ ఒక్క దగ్గర తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్న కానీ విద్యా శాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ రాష్ట్రనికి విద్యాశాఖకి మంత్రినీ నియమించాకపోతే అన్నారు విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఈ సమావేశంలో ఏభిఎస్ ఎఫ్ నాయకులు హర్షం చరణ్, పోతుల విష్ణు,విజయ్,నందు, విష్ణు పీటర్, శ్రీకాంత్, పవన్,అరవింద్,నవీన్, తరుణ్,గణేష్,వంశీ,గోవింద్, సమ్మయ్య,సూర్య సాయి శ్రావణి కళ్యాణి ప్రవళిక జ్యోతి భవాని తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమకారుడు ఎన్నార్ కు ఘన సన్మానం



**జహీరాబాద్, ఆగష్టు 4 (మన వార్త):** పదవీ విరమణ పొందిన సామాజిక ఉద్యమకారుడు, కళాశాల ఉపన్యాసకులు, కవి, గాయకులు (ఎన్నార్) నర్సింలు కు జహీరాబాద్ లో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం ఎన్ కన్వెన్షన్ లో జరిగిన సన్మాన సభలో హైకోర్టు న్యాయవాది, సామాజిక శాస్త్రీయ విశ్లేషకులు కదిరె కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నార్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కదిరే కృష్ణ మాట్లాడుతూ విద్యావంతులు, రాజకీయ నాయకులు, సామాజిక ఉద్యమకారులు ఎన్నార్ జహీరాబాద్ లో అభిమానులు ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి వ్యక్తుల సేవలు సమాజం మర్చిపోదన్నారు. వీరు చేసిన ఉద్యమాలు భావి తరాలకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నిస్వార్థ పరులైన ఉన్నత భావలు గల ఎన్నార్ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకుపోయే బాధ్యత విద్యావంతులపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్ర శేఖర్, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం, మాజీ జడ్పీటీసీ రాందాస్, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ఆగస్టు 04(మన వార్త ప్రతినిధి):**వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 51 డివిజన్ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో రూపాయిలు 30 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి .నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి కాలనీ అభివృద్ధి జరిగేలా ప్రత్యేక చొరవ చూపుతానని అన్నారు.అనంతరం సర్క్యూట్ గెస్ట్ హౌస్ పక్కన ఉన్న కాలనీలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొండ నాగరాజు,రవి నాయక్, పోలేపెల్లి బుచ్చిరెడ్డి, కాలనీ అధ్యక్షులు వీరారెడ్డి, మాధవారెడ్డి, కాలానివాసులు వడ్డే రవీందర్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు



**హనుమకొండ ఆగస్టు 04(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 181అర్జీలను అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు.ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్,ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను,హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కే. నారాయణ,జిల్లా అధికారులుహొపాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ జిల్లా కలెక్టర్



**-పేషెంట్లకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి...**
**-ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి...**
**-వైద్య సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు , సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం రోజు భువనగిరి మండలం బాల్లేపల్లిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.వైద్యులు , సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు , వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజుకి ఓపికి గా ఎంత మంది వస్తున్నారని , ఇప్పటి వరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు. అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా..లేవా..అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా , డెంగ్యూ , చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని , మంచిగా చూస్తున్నారా..అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా.. అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు , పరిసరాలు శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. గత నెల ఈ నెలలో ఎన్ని డిడి లు , ఎన్ని నార్మల్ ప్రసవాలు జరిగాయని అని అడిగారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటి వరకు ఎన్ని డెలివరీ కేసులు నమోదు అయ్యాయని అని అడిగిగారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయినా గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రి లో డాక్టర్స్ , సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారని , వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయని అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది , సంబంధిత అధికారులుహొపాల్గొన్నారు.

## ఎస్టీటీయు సభ్యత్వ నమోదు



**జహీరాబాద్, ఆగష్టు 4 (మన వార్త):** సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు యునియన్ జిల్లా కార్యదర్శి నిమ్మల కిష్టయ్య ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంఘం మండలం లోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు కిష్టయ్య పేర్కొన్నారు. ఝరాసంఘం మండల అధ్యక్షులు మాలి పట్లోల సురేష్, ప్రధాన కార్యదర్శి రాజోలి పాండు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ శంకర్, నారాయణ పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తుందనిహొఅన్నారు.

## నూతనంగా మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని బిజెపి నాయకులు ధర్నా




**గంభీరావుపేట. ఆగస్టు 4 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో వారం సంతల ప్రతిరోజు కూడ రైతులు పండించిన కూరగాయలు అమ్మకం కోసం సుదర ప్రాంతం నుండి వచ్చి గంభీరావుపేటలో అమ్మకాన్ని కొనసాగించడమే కాకుండా చిరు వ్యాపారులకు కూడా జీవనోపాధ్యాయి నిచ్చే మార్కెట్ సముదాయాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుగా ఎంపికైనందున అధునాతన మార్కెట్ నిర్మాణం కోసం నరేంద్ర మోడీ బిజెపికేంద్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయల మంజూరు చేయగా అప్పటి ఐటి శాఖ మంత్రి సిరిసిల్ల స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు 50 లక్షల రూపాయలను మంజూరు చేసి ర్యాలీలతో పాలాభిషేకాలు చేయించు కొని శిలాఫలకాలకి పరిమితమై ఉన్న మార్కెట్ సముదాయాన్ని, గ్రామపంచాయతీ భవనాన్ని కూలగొట్టి అధునాతన మార్కెట్ సముదాయాన్ని నిర్మిస్తామని చెప్పి కల్లబొళ్ళు మాటలు చెప్పి నేటికీ మార్కెట్ సముదాయాన్ని నిర్మించలేదు. కాంగ్రెస్ పార్టీ 20 నెలలు గడుస్తున్న నేటికీ తట్టెడు మట్టిని కూడా తీయకపోవడంతో చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా చేసి చేసి వెంటనే నూతన మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీద ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు ఎలేందర్ కార్యదర్శి తోక స్వామి సీనియర్ నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ చంద్రం యాదవ్ పుల్యా నాయక్ సత్యం దేవరాజు దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఎల్లం శ్రీనివాస్ చారి ప్రశాంత్ సంతోష్ నరేష్ నవీన్ నారా గౌడ్ నరేష్ రాజేష్ రైతులు చిరు వ్యాపారులు చిలుక ఎల్లం దేవవ్వ,గంజి నారాయణ దేవవ్వ, చంద్రకళ, సుందరగిరి పోశవ్వ, సాయిని వెంకటలక్ష్మి, స్వప్న, రాజలక్ష్మి సిరిసిల్ల రాజవ్వహొపాల్గొన్నారు.

## మా బ్రతుకులు రోడ్డున పడేయవద్దు...



**-ప్రజావాణిలో బాధితుల మొర.**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నల్లగొండ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పేరుతో తమ బ్రతుకులను రోడ్డున పడేయవద్దని ఇందిరానగర్ , వంజరివాడ , ఎల్బీ నగర్ , పోచమ్మవాడ , న్యూ రాంనగర్ , బాహర్ పేట నివాసులైన వంద కుటుంబాల బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ కి మొర పెట్టుకున్నారు. కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఈ మేరకు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణను మేమూ స్వాగతిస్తామని కాని 60 ఫీట్ల మేరకు విస్తరిస్తే వంద కుటుంబాలకు పైగా రోడ్డున పడతాయని విన్నవించారు. అనాదిగా అక్కడే నివాస ముంటున్న మాకు 60 ఫీట్ల విస్తరణ మరణ శాసనమన్నారు. మున్సిపల్ అధికారులు మార్కింగ్ చేసిన దగ్గర నుండి బాధిత నిరుపేదలైన వృద్ధులు , మహిళలు , విద్యార్థులు , దినసరి కూలీలు బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని , మానసిక వేదనతో కొంతమంది ఆస్పత్రుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇక్కడ 15 ఫీట్ల రోడ్డు ఉందని దానిని 33 ఫీట్ల వరకు విస్తరిస్తే నష్టం అతి స్వల్పంగా ఉంటుందని , వాహనాల రాకపోకలకు చాలా సౌకర్య వంతంగా ఉంటుందని తెలిపారు. పాలకులు , అధికారులు తమ ఆవేదనను అర్థం చేసుకుని తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నివాస బాధితులు దర్గాయి. జహంగీర్ కుమార్ , గాయపాక పృథ్వీరాజ్ , బెండ కిరణ్ , బెండ ఆంజనేయులు , ఆంథోనిరాజ్ , క్రిష్ణాచారి , పొన్న వినోద్ , లక్ష్మమ్మ , లావణ్య , రజిత , ఈశ్వరమ్మ తదితరులుహొపాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత నివ్వాలి



**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 71 అర్జీల స్వీకరణ...**
**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 71 అర్జీలను , జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లతో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 42 , సర్వే ల్యాండ్ 7 , మున్సిపాలిటీ 6 , జిల్లా పంచాయతీ 3 , జిల్లా సంక్షేమ శాఖ 3 , జిల్లా విద్యా 2 , బ్యాంకు 2 , ఎస్సీ కార్పొరేషన్ 2 , హౌసింగ్ , ఆర్టీసీ , మెడికల్ , పశు వైద్యం , శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పి.డి విజయ సింగ్ , జిల్లా పంచాయతీ అధికారి సునంద , వివిధ శాఖల జిల్లా అధికారులుహొపాల్గొన్నారు.

## వలిగొండ చౌటుప్పల్ మండలాలలో జిల్లా కలెక్టర్ పర్యటన



**-ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి...**
**-లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు వలిగొండ మండలం నాగారం , చౌటుప్పల్ మండలం ఎస్. లింగోటం గ్రామలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , ఇంకా నిర్మాణం ప్రారంభించని ఇండ్లు ఎన్ని ఉన్నాయని అని చౌటుప్పల్ ఆర్డీఓని , ఎంపిడిఓ ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు నిర్మాణపు పనులు పూర్తి అయినంత వరకు లబ్ధిదారులకు వాళ్ళ అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిమెంట్ , ఇటుక , స్టీల్ తక్కువ ధరకు మాట్లాడి ఇప్పిస్తున్నారా.. అని , తక్కువ ధరకే ఇప్పించాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రతి సోమవారం బేస్మెంట్ లెవెల్ పూర్తయిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , ఎంపీడీవో సందీప్ కుమార్ , హౌసింగ్ డిఈ నాగేశ్వరరావు , సిబ్బంది , సంబంధిత అధికారులుహొపాల్గొన్నారు.

# యాదమ్మ నగర్ బస్తీ సంఘం ఎన్నికలు



**–కొత్త అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శిగా బాబు..**
**–బస్తీ వాసులు మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌ను కలిశారు.**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 మన వార్తా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్ లోని యాదమ్మ నగర్ బస్తీలో ఇటీవల జరిగిన బస్తీ సంఘం ఎన్నికల్లో వెంకటస్వామి అధ్యక్షునిగా, బాబు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికల అనంతరం కొత్తగా ఎన్నికైన బస్తీ సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి బాబు సహా సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ని కలిసి, రాబోయే రోజుల్లో బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్వామి, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

**చిన్న శంకరంపేట ఆగష్టు 4(మన వార్త ప్రతినిధి నరేందర్)చిన్న శంకరం పేట** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో హిందీ, సోషల్ స్టడీస్, తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ గీత ఓ ప్రకటనలో తెలిపారు, హిందీ సోషల్ పోస్టులకు నైపుణ్యం గల వారు తాత్కాలిక ఉపాధ్యాయులుగా పని చేయుటకు ఈనెల 5 ,6 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు కస్తూర్బా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్‌హాగీత సూచించారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు




**–తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం...**

**శంకరపట్నం:ఆగస్ట్ 04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం చింతలపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో ఇప్పలపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో సూపర్వైజర్లు పద్మ, అరుణ మాట్లాడారు..పుట్టినప్పటి నుంచే బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని అన్నారు. బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపు తల్లులకు వచ్చే ముర్రుపాలను కచ్చితంగా శిశువుకు పట్టాలని సూచించారు. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా బిడ్డకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలు అందుతాయని వివరించారు. పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాన,అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు,ఆశ కార్యకర్తలు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## మాస్టర్ ఉప్పుల పవన్ రాజ్ కి మార్షల్ ఆర్ట్స్ కరాటే బాల ప్రవీణ్ అవార్డు



**వేములవాడ ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ :లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ వారు స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణ అవార్డుల సంబరాలు తేది 03-08-2025 ఆదివారం వేదిక త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఘణంగా సన్మానించి అవార్డ్ అందించారు నేషనల్ గ్రాండ్ చాంపియన్షిప్ గెలుపొందిన సందర్భంగా, బాల ప్రవిణ అవార్డు గ్రహీత ఉప్పుల పవన్ రాజ్ ను ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఎం ఎల్ ఎ ఆది శ్రీనివాస్ భగవంతరావు నగర్ లో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉప్పుల పవన్ రాజ్ ను శాలువా కప్పి సన్మానించారు అభినందించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షుడు నామాల పోశెట్టి, ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు, నామాల లక్ష్మీ రాజం, నేరేళ్ళ శ్రీధర్,తోట రాజు,ముప్పిడి శ్రీధర్ ఎర్రం ఆగయ్య పాల్గొన్నారు

# శంకరపట్నం ఎంఈఓ పై కలెక్టర్ కు ఫిర్యాదు




**–పీడీఎస్ యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు: అంగిడి కుమార్..**

**శంకరపట్నం:ఆగస్ట్ 04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం ఎంఈఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని పీడీఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేసినట్లు పీడీఎస్ యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేసుకొని గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల వివరాలను ఆన్లైన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా ఎంఈఓ వత్తాసు పలుకుతున్నాడని ఫిర్యాదులో ఆరోపించారు. సదరు ప్రైవేటు పాఠశాలలపై ఎన్నోసార్లు ఎంఈఓ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విధులలో నిర్లక్ష్యంగా ప్రైవేటు పాఠశాలలకు కొమ్ముకాస్తున్న శంకరపట్నం ఎంఈఓ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నగర నాయకులు జింక గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంగా మారిన పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి




**–అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల పాల్వంచ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించిన ఏఐఎస్ఎఫ్. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్చిన్నమవుతున్నాయని వెంటనే ఎమ్మార్వో ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ ఉపాధ్యక్షులు సంజయ్ మహేష్ నవీన్ వంశీ నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తరహాలో వేములవాడలో అడ్వాన్స్ స్టూడియో ఏర్పాటు



**వేములవాడ ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి )**
హైదరాబాద్ తరహాలో వేములవాడలో అడ్వాన్స్ స్టూడియో ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని ఏ.ఎస్.పి శేషాద్రిని రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో మ్యాడ్ ఫోటోగ్రఫీ "ఇట్స్ ఎ న్యూ బిగినింగ్ స్టూడియో " ను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శేషాద్రిని రెడ్డి స్టూడియో ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉండే అడ్వాన్స్ ఫోటోగ్రఫీ పరికరాలతో వేములవాడలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. అలాగే ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న పాడ్కాస్ట్, ఇంటర్వ్యూస్, కూడా ఈ స్టూడియో లో నిర్వహించేందుకు వీలు కల్పించడం వల్ల సృజనాత్మకత ఉన్న యువతకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పట్టణ ప్రజలకు ఎక్కడికో వెళ్లకుండా వేములవాడ పట్టణంలోనే అన్ని హంగులతో స్టూడియో అందుబాటులోకి తీసుకు వచ్చారని నిర్వాహకులను ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్లాస్ మేట్స్ అయిన ఇఖ్రార్ పాషా, అరవింద్, నితిన్, సునీల్ తోపాటు తాహేర్ పాషా, నగుబోతు రవి, కుమ్మరి శంకర్, నారాయణ రెడ్డి, ఆనంద రెడ్డి, లాయక్ పాషా తదితరులు ఉన్నారు.


# మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది



**–స్వయం ఉపాధి కోసం మహిళల కృషి అభినందనీయం.**
**–మహిళా సంఘాలకు అండగా రేవంత్ సర్కార్ ...**

**వేములవాడ ఆగస్టు 04 ( మన వార్త ప్రతినిధి )**
మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఎల్లవేళలా పాటుపడుతుందని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ అన్నారు .సోమవారం పట్టణంలోని భగవంతరావు నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన రాజరాజేశ్వరి బోటిక్ అండ్ బ్యూటీ పార్లర్ లతోపాటు మ్యాచింగ్ సెంటర్ ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు స్వయం ఉపాధి కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాల కోసం, మహిళల అభివృద్ధి కోసం, మహిళా మణులను లక్షాధికారులు చేయడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుంది అన్నారు. తమ స్వయంకృషితో రాజరాజేశ్వరి సెంటర్ ను ప్రారంభించుకున్న మారేపు హేమలత, శీలం స్వప్న, చందనగిరి తేజస్వి లను ఆది శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రాజరాజేశ్వరి సెంటర్ నిర్వాహకులు, వారి బంధువులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాలి



**–డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం %ఒ% హెచ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం ఆగస్ట్ 4 ( ):జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. డాక్టర్ ఎస్. జయలక్ష్మి, డీఎం %ఒ% హెచ్ ఓ ,పర్యవేక్షక సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి బాధ్యత తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. సికిల్ సెల్ వ్యాధి గురించి సమాజ అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆమె హైలైట్ చేశారు. సిబ్బందిని అట్టడుగు స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అదనంగా, పోషక ఆరోగ్య ప్రయోజనాల కోసం మునగ (మునగకాయ) మొక్కల ప్రోత్సాహాన్ని ఆమె ప్రోత్సహించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పుల్లా రెడ్డి, డాక్టర్ తేజశ్రీ, ఎండీ ఫైజ్ మోహి ఉద్దీన్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్ సి లు) నుండి పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగ మారుతున్నరైల్వే వంతెన



**-బిడ్జి పైన బీటలు...**
**-కింద వుడుతున్న పెచ్చులు ...**
**-తెలిన ఇనుప చువ్వలు...**
**-అధికారుల వైఫల్యం...**
**-భయపడుతున్న జనం...**

**జమ్మికుంట, ఆగస్టు 04( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అనువైనది. స్టేషన్ సమీపంలో రైల్వే గేటు వుండటం వలన రైళ్లు వచ్చిన ప్రతిసారి గేటు పడటంతో గంటల తరబడి వాహనాలు వేచి వుండేవి,ఇబ్బందులు తలెత్తకుండా గతంలో జమ్మికుంట నుండి హుజూరాబాద్ ,వావిలాల వెళ్లే దారిలో వంతెన నిర్మించారు. కొన్నాళ్ళు సజావుగానే రాకపోకలు జరిగాయి.ఆతరువాత మానేరు నుండి ఇసుక రవాణా చేయడం , బారి వాహనాలలో తరలించడం వలన వంతెన దెబ్బతిన్నది. బిడ్జీ పైన పగుళ్లు,గుంతలు పడి ఇనుప చువ్వాలు తేలాయి.అధికారులు తాత్కాలికంగా గుంతలను పూడ్చారు. మళ్లీ బిడ్జీ పైన పగుళ్లు ఏర్పడ్డాయి.ఇనుప చవ్వలు తేలి ప్రమాదకరం తయారైంది.రాత్రి పగలు వేలాది వాహనాలు,బస్సులు రవాణా కొనసాగుతాయి.వాహనదారులు భయపడుతూ వంతెన పైనుంచి ప్రయాణం చేస్తున్నారు. కుంతలలో వాహనాలు పడి పలువురు ప్రమాదాలకు గురయ్యారు. కొంత కాలం క్రింతం వంతెన కింద పెచ్చులూడిపడి ప్రజలకు ప్రాణాపాయం తప్పింది. ఇంత జరిగినా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వుండటంతో పలు విమర్శలు వస్తున్నాయి.ప్రజలు,వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తూతూ మంత్రంగా మరమత్తులు చేయకుండా శాశ్వత పరిష్కారం చేయాలని వాహనదారులు, ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# ముర్రు పాలు తల్లి బిడ్డకి ఇచ్చే మొదటి బహుమానం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4(మన వార్త ప్రతి నిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో జరిగిన తల్లపాల పొరత్సవాల్లో భాగంగా సోమవారం సిడిపిఓ అధ్యక్షతన రామవరం సిహెచ్సి ని సందరించనైనది. గర్భిణిలను ముద్రుపాల యొక్క ఆవశ్యకతను వివరించనైనది. సిడిపిఓలు మాట్లాడుతూ బోర్డ్స్ పుట్టిన వెంటనే మూత్రపాండు పట్టించాలని ఆసాలు పసుపు రంగులో వూటాయని వాటిలో కొంన్ట్రమ్ అశ పధార్థం వుంటుంది. అవిత్రగించడం వన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. చురుకుగా వుండూరు తెలివి తేటలు ఎరేనగా వుంటాయి. కాబట్టి ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు ఒక గిఫ్ట్) కామరగా ఇవ్వవలెను. మరియులు బాలిం తలు ఆరునెలల వరకు తల్లిపాలు ఇవ్వవలెను. తల్లిపాలు అడ్డ కు సంపూర్ణ ఆహారం . ఆరు నెలల వరకు తల్లిపాలు ఖచ్చిరంగా ఇవ్వా వరిను. ఏ ఇతర పధుర్యాలు ఇవ్వకుండుదు. ఆరునెలలు నింపిన త రువాత తల్లి పాలతో పాటు అమబంధ ఆహారం ఇవ్వవలెను సిడిపిఓ . వివరించనైనది. అనంతరం గర్భినీలకు ఖాతాతలకు బ్రిడ్డు, గండికించి న బ్రిడ్డు, 6రటి పండు సిడిపిఓ , మరియు హాస్పిటల్ ఇన్చాచీ మరియు డాక్టర్ చేతుల మందులు పంపిణి చేయమైనది. ఈ కార్యక్రమంతో సి డి పి ఓ టీ ఏమ్మునా ఏప్పిడు ఇన్త సత్యగతి డాక్చుర్ సరళ్ళ అమారి సూపర్ వైజర్ పి వెంకటరమణ మరియు అంగన్ వాడి టీచర్స్ శారద, నిర్మల, సరస్యణ, వీరమ్మ, కళావళ్ళి ర్మ్చి మాధవి, హెల్త్ స్టాప్ పాల్గొన్నారు.

# హసన్ పర్తి నూతన ఎంపీడీఓగా భాద్యతలు స్వీకరించిన రవి



**హసన్ పర్తి ఆగష్టు04(మనవార్త ప్రతినిధి ):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి ఎంపిడిఓ గా నూతనంగా పదవీ భాద్యతలను చంద్రగిరి రవి,ఆదనపు భాద్యతలను నిర్వహిస్తున్న ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి నుండి స్వీకరించారు. ఈసందర్బంగా సోమవారం ఉ ద్యోగులు నూతన ఎంపీడీఓ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.ఈమేరకుశాలువాతో ఆత్మీయంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోపంచాయతి ఏపీవో విజయలక్ష్మి, కార్యదర్శి లు హరిత,హేమలత,తిరుపతి,తబ్బుం, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ మహిళ సొసైటీ ద్వారా రావలసిన డివిడెంట్లు వెంటనే చెల్లించాలి



**కీనర ఆగన్టు 04 (మన వార్త ప్రతినిధి)**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ లోని నాగారం, రాంపల్లి మరియు నగరంలోని మహిళా సంఘాలను స్నేహ మహిళా సొసైటీ కీసరలో 2018 వరకు కొనసాగించడం జరిగింది, తదనంతరం మా ఏరియా బ్యాంక్ లకు మా సంఘాలను మార్చుకోవడం జరిగింది, స్నేహ సొసైటీలో ఉన్న ప్రతి సంఘానికి సొసైటీ లాభాలను 10 వేల రూపాయల చొప్పున డివిడెంట్లు ఇవ్వాలని సొసైటీ గతంలో తీర్మానం చేసింది కానీ మా నాగారం, రాంపల్లి లో ఉన్న సంఘాలకు ఎటువంటి డిబిడెంట్లు ఇప్పటివరకు ఇవ్వడం జరగలేదు. సంఘాల అభ్యర్థన మేరకు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి స్పందించి తక్షణం దీనిపై అధికారులకు జిల్లా కలెక్టర్ మరియు ,విషయం వివరించి వెంటనే వీరికి రావాల్సిన బకాయిలను చెల్లించాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజీ శ్రీనివాస్ గౌడ్ బిజెపి నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, జోరుక కృష్ణవేణి, విజయలక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర



**-ఒక్కరోజే రూ.665.81కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సావాలు..**
**-ఆదర్శ నియోజకవర్గాల నిలిపేందుకు అనునిత్యం తపిస్తున్నా..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం ఆగస్ట్4( ): కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కొత్తగూడెం చుంచుపల్లి సుజాతనగర్లలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నాని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిఏ అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలి



**-రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే ఈ తప్పిదం..**
**-పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి..**

**జగిత్యాల ఆగస్టు 4 (మనవార్త ప్రతినిధి సాకేత)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నైజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండ కు కూడా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూలై 1, 2 తేదీలలో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఖర్చుపెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు

# బ్రౌన్ మెడల్ సాధించిన సుజాతనగర్ ఎస్ఐ మాలోత్ రమాదేవి



**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు రెండో స్థానం..**
**-అభినందించిన తెలంగాణ డిజిపి జితేందర్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 4( మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై మాలోత్ రమాదేవి కి గురువారం నుండి శనివారం వరకు వరంగల్ లోని మామునూరు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో జరిగిన రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ లో భద్రాద్రి జోన్ నుండి సుజాతనగర్ ఎస్సై ఏం రమాదేవి ఎంపిక అయ్యి సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ అనే విభాగంలో మెడికో లీగల్ ఓరల్ టెస్ట్ లో బ్రోనజ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిధంగా సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలో పాల్గొన్న అన్ని పోలీస్ జోన్స్ లో సుజాతనగర్ ఎస్సై ఎం రమాదేవి ఉన్న టీం భద్రాద్రి జోన్ మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఎస్సై రమాదేవి ని మరియు టీం ని మెడల్స్ ఇచ్చి అభినందించారు.

## పోలీస్ స్టేషన్ అద్దె భవనాన్ని ప్రారంభించిన సీపి గౌస్ అలాం



**శంకరపట్నం:ఆగస్ట్04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులో అద్దె భవనంలో ఏర్పాటు చేసిన కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ప్రారంభించారు.కేశవపట్నం పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకోవడంతో మొలంగూర్ శివారులోని అద్దె భవనంలోకి మార్చారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపి గౌస్ అలాం మొక్కలు నాటారు.అద్దె భవనాన్ని ప్రారంభించి స్టేషన్ హౌస్ ఆఫీసర్,రైటర్ రూమ్, రికార్డుల గది,రిసెప్షన్ కౌంటర్, వెయిటింగ్ హాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు,,కేశవపట్నం పోలీస్ స్టేషన్ పోలీస్ క్వార్టర్లు శిథిలవస్థకు చేరుకున్నాయి అన్నారు.ఇంతకుముందే పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు పేర్కొన్నారు.త్వరలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు సౌకర్యం గతంలో ఉన్న పోలీస్ స్టేషన్ సమీపంలోనే అద్దె భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అద్దె భవనంలో ఏర్పాటుచేసిన పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, రూరల్ సీఐ వెంకటి,ఎస్ఐ శేఖర్ రెడ్డి,సిబ్బందిపాల్గొన్నారు.

## ఘనంగా మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**దేవరకద్ర,జులై 04(మన వార్త ప్రతినిధి)**
ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ బీఆర్ఎస్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మదనాపురం మండల మాజీ జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య వీరితోపాటు మండల సీనియర్ నాయకులు విజయేందర్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,అనిమౌని మాసన్న,రామన్ పాడు మాజీ సర్పంచ్ కురుమూర్తి,మండలానికి సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు




**జమ్మికుంట, ఆగస్టు 04( మన వార్త ప్రతినిధి):**
హైదరాబాద్ నుండి ఢిల్లీ బీసీ గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు ఈ నెల 6వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి పలువురు నాయకులు ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు.నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురాబాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరుగుతుంది.బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్రాన్ని నిలదియాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కిరణ్, మాజీ అధ్యక్షులు మహేందర్, మాజీ ఎం పిపి శ్రీకాంత్,సీనియర్ నాయకులు శివ, సాహెబ్ హుస్సేన్, అప్సర్,కమలాపూర్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడుకి సన్మానాల వెల్లువ



**జమ్మికుంట, ఆగస్టు 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని ,మున్నూరు కాపులు విద్య ,ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉందని మున్నూరుకాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఏ బూసి శ్రీనివాస్ ఎన్నిక కాగా, సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల సంఖ్య ప్రభుత్వ లెక్కల ప్రకారం మిగతా కులాలతో పోలిస్తే అత్యధికంగా ఉందన్నారు. అయినా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా చిన్న చూపు చూడడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఖ్యాపరంగా తమకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా అన్ని పార్టీలు మున్నూరు కాపు కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్నూరు కాపులు తమ పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. మున్నూరు కాపులు అందరూ ఐకమత్యంతో ఉంటే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు ఏ బూసి రమేష్, పొనగంటి కుమారస్వామి, ఏ బూసి రాజు, పొనగంటి శ్రీధర్, ఏ బూసి శ్రీనివాస్, హనుమాండ్ల రమేష్, ఏ బూసి శ్రీనివాస్ పల్లె, ఏ బూసి విశ్వంధర్, సకినేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న..



**-మానవత్వం చాటిన చింతలపల్లి గ్రామస్తులు..**
**ఎల్కతుర్తి ఆగస్టు 4( మన వార్త ప్రతినిధి)**
ఈరోజు ఉదయం చింతలపల్లి గ్రామంలో జులై 27 సాయంత్రం కందుకూరి వీరభద్రం పెద్ద అల్లుడు పేరురాపాక రమేష్ మరణించిన సంగతి అందరికీ తెలిసిందే భద్రయ్య కుటుంబం నిరుపేద కుటుంబం అలాంటి నిరుపేద కుటుంబానికి చింతలపల్లి గ్రామస్తులు సహృదయంతో ఎవరికి తోచిన సహాయం గ్రామస్తులు చేశారు. ఇట్టి సాయం చేసిన డబ్బులను భద్రయ్య,కూతురు మమత మరియు వారి పిల్లలు సహస్ర10 సంవత్సరాల వయసు ,అధ్య 5సంవత్సరాల వయసు వారి కుటుంబానికి అందుబాటులో ఉన్న వారితో ఈరోజు అందజేయడం జరిగింది. ఇలాంటి సహాయాలు మరెన్నో మన గ్రామస్తులు చేయాలని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడంలో మన ఊరు ఎంతో గొప్పది......సహాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, వీఆర్ఏ బొంకురి రవీందర్, మాజీ సర్పంచ్ కుడితాడి రాజు, మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య, ఎండి మదర్,డీలర్ రవీందర్, ఎండి నసుర్, దేవేందర్, రాజేశ్వరరావు, లొల్లేటి చిరంజీవి, సుకినే రమేష్, ఎండి అమీనా, నర్సింగం మీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 04( మన వార్త ప్రతినిధి):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో అభిమానులు బిఆర్ఎస్వి,బిఆర్ఎస్ యూత్, అభిమానులు,ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడిలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి, అన్నదాన%శీ% చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ యూత్ మరియు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పింగిలి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి 30 దశాబ్దాల నుండి రాజకీయాల్లో ఉండి ప్రజల పక్షాన నిలబడి పార్టీలకతీతంగా ప్రజల మనసును గెలుచుకున్న నాయకుడని కొనియాడారు, 30 దశాబ్దాల రాజకీయాల్లో టిడిపిలో సామాన్య కార్యకర్తగా ముద్దసాని దామోదర్ రెడ్డి శిష్యునిగా తన ప్రస్థానం మొదలుపెట్టి విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా సేవలందించి ప్రారంభమైన తన రాజకీయ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రజా ప్రతినిధిగా పలు పదవులు చేపట్టి అంచెలంచలుగా ఎదుగుతూ రమేష్ తన జీవితంలో ఇప్పటివరకు చేపట్టిన పదవులన్నిటికీ వన్నెతెచ్చారని తన పదవి కాలంలో ప్రజల శ్రేయస్సు అందేలా కృషి చేశారని అన్నారు కార్మిక, కర్షక ,పక్షపాతిగా నిలిచి ప్రజల మన్నలను పొందారని జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షులుగా, హుజురాబాద్ ఆర్టీసీ డిపో కమిటీ చైర్మన్గా, అమాలి కార్మికుల సంఘం అధ్యక్షునిగా, అతిపెద్ద జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గా ప్రజలు సేవలు అందించారు అని చెప్పారు.ప్రస్తుతం కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. రాష్ట్రమంతా జమ్మికుంట వైపు చూసేలా మేడే సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పింగళి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేకమైన వని రాష్ట్ర మొత్తం జమ్మికుంట వైపు చూసేలా హమాలీ కార్మిక సంఘాలతో అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారని హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కార్మికులకు ఎన్నో సేవలు అందించారన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచి ప్రజల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారు. అవినీతికి తావు లేకుండా వ్యాపారస్తుల మెప్పు సైతం పింగిలి రమేష్ పొందడం గొప్ప విశేషం అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయనకు రాజకీయ వర్గాల్లో చక్కటి పరిచయాలు పలుకుబడి ఉండడం గొప్పగా భావిస్తున్నామని తన పలుకుబడి పదవితో ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రజల మనిషిగా అవినీతి మచ్చ అంటనే నాయకుడిగా జిల్లాలో పేరు తెచ్చుకోవడం చాలా సంతోషమణి యువతకు స్ఫూర్తిగా నిలిచే నాయకుడు పింగిలి రమేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ యూత్ ఇన్చార్జ్,జె కే, బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, నాయకులు రాపర్తి అఖిల్ రామడుగు రవీందర్ రావు , కొండ అర్జున్, పొసాల సంపత్,జానీ,ఎరబాటి రమేష్,రాకేష్,ప్రశాంత్,రాజు,బ్రుద్వి, శేశి,రామకృష్ణ, తోపాటు బిఆర్ఎస్వి, బిఆర్ఎస్ యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**దేవరకద్ర,జులై 04(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఉమ్మడి మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పద్మావతమ్మ వెంకట్ నారాయణ,జక్కుల నాగన్న యాదవ్ మండల కన్వీనర్ మహేష్ ఆధ్వర్యంలో దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసు రెడ్డి, భాస్కర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులుహొపాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల లో 31మంది బాలికలకు ఫుడ్ పాయిజన్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆగస్టు 04(మనవార్త ప్రతినిధి):**భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 31 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.అస్వస్థతకు గురైన విద్యార్థినిలో 13 మందిని చిట్యాల సామాజిక ఆస్పత్రికి,మరో 18 మందిని మొగుళ్లపల్లి పీహెచ్సీకి తరలించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు కలుషితమైన ఆహారం తినడం వలనే అస్వస్థతకు గురైనట్లు చికిత్స అందిస్తున్న వైద్యులు తెలిపారు.ఉదయం పురుగులున్న కిచిడినీ టిఫిన్ గా పెట్టారని,ఆ ఆహారం తినడం వల్లే వాంతులు, విరోచనాలయ్యాయని విద్యార్థులు వాపోయారు.ప్రతిరోజు.ఫుడ్ సరిగా ఉండడం లేదని,ఆహారంలో పురుగులు వస్తున్నాయని ఎన్ని సార్లు ప్రిన్సిపల్ కి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదనహొవ్యక్తంహొచేశారు.

# దేశవ్యాప్తంగా ప్రజలు జేజేలు పలుకుతున్నారు



'నాలుగేళ్ల క్రితం ఈ సినిమాను మొదలుపెట్టి, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, పట్టుదలతో మేకర్స్ మనముందుకు తెచ్చారు. నరసింహస్వామి కటాక్షం వల్లే ఇది సాధ్యమైంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఈ సినిమాకు జేజేలు పలుకుతున్నారు. ఎప్పుడూ థియేటర్లకు రాని ప్రేక్షకులు సైతం ఈ సినిమాను వీక్షిస్తున్నారు. హైదరాబాద్ ఏఎంబీలో 200మంది స్వాములు ఈ సినిమా చూడటం ఆనందాన్నిచ్చింది. మా కుటుంబంలో సనాతనధర్మం గురించి పవన్‌కల్యాణ్‌కి తెలిసినంతగా ఎవరికీ తెలీదు. ఈ సినిమా చూసి, దీని గురించి ఆయన మాట్లాడాలని ఆశిస్తున్నా.' అని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో క్లీమ్ ప్రొడక్షన్స్, హెూంబాలే ఫిల్మ్స్ పతాకాలపై శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మించిన ప్రతిష్టాత్మక వెంచర్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్. శ్రీమహావిష్ణువు దశావతారాలకు చెందిన శ్రీమద్భాగవతం ఈ యానిమేటెడ్ ఫ్రాంచైజీ ద్వారా దృశ్యమానం కానున్నది. ఇందులో తొలి భాగంగా గత నెల 25న విడుదలైన 'మహావతార్ నరసింహ' ప్రపంచవ్యాప్తంగా అఖండ విజయాన్ని అందుకున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో.. తెలుగులో ఈ సినిమాను విడుదల చేసిన అల్లు అరవింద్ మాట్లాడారు. దీన్ని సినిమాగా కాకుండా, ఓ మహాదర్శనంగా ప్రేక్షకులు భావిస్తున్నారని, ఈ ప్రశంసలన్నీ నరసింహస్వామికే చెందుతాయని, మాతో పాటు అందరికీ డివైన్ ఫీలింగ్ కలిగించిన సినిమా ఇదని, ఈ సినిమాను తెలుగులో విడుదల చేసిన గీతా ఆర్ట్స్ వారికి కృతజ్ఞతలని దర్శకుడు అశ్విన్‌కుమార్ అన్నారు. ఇంకా నిర్మాత శిల్పా ధావన్, తనికెళ్ల భరణి, రచయిత జొన్నవిత్తుల కూడా మాట్లాడారు.

## తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం

# వేతనం 30శాతం పెంచితేనే షూటింగ్స్



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకున్నది. తాము ఆశించినట్టు వేతనాన్ని 30శాతం పెంచిన నిర్మాతల షూటింగులకు మాత్రమే సోమవారం(నేడు) నుంచి కార్మికులు హాజరు కావాలని ఆదివారం ఫెడరేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. సినీ కార్మికుల వేతనాల విషయంపై గత కొన్ని రోజులుగా ఫిల్మ్ ఛాంబర్‌తో ఫిల్మ్ ఫెడరేషన్ చర్చలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం హైదరాబాద్‌లో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సర్వసభ్యసమావేశం జరిగింది. ఇందులో భాగంగా వేతనాల పెంపు విషయంలో పోరాడేందుకు ఓ సమన్వయ కమిటీని ఫెడరేషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి వీరశంకర్, సయ్యర్ హుమయూన్‌లు అధ్యక్షులుగా నియమితులయ్యారు. 30శాతం వేతనాన్ని పెంచేందుకు అభ్యంతరం లేదని తెలిపే సదరు నిర్మాతల ఒప్పంద పత్రాలు ఫేడరేషన్ ద్వారా యూనియన్లకు చేరిన తర్వాతే షూటింగులకు హాజరు కావాలని, అప్పటివరకూ ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులెవరూ సినిమా, వెబ్ సిరీస్‌లకు సంబంధించిన ఎటువంటి విధులకూ హాజరు కాకూడదని ఫెడరేషన్ నిర్ణయించింది. తెలుగు సినిమాల షూటింగులు ఎక్కడ జరిగినా, అంతేకాక ఇతర భాషా చిత్రాలకు పనిచేయాలనుకున్నా కూడా ఈ నిబంధనలు వర్తిస్తాయని ఫెడరేషన్ ప్రకటనలో పేర్కొన్నది. సోమవారం జరగాల్సివున్న అల్లరి నరేష్ కొత్త సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం ఫెడరేషన్ నిర్ణయం కారణంగా వాయిదా పడింది. పరిస్థితులు చక్కబడ్డాక సినిమా షూటింగ్ నిర్వహిస్తామని మేకర్స్ తెలిపారు.

# ముగిసిన సంతోషం సంబురాలు




సంతోషం సౌత్ ఇండియన్ ఫిల్మ్ అవార్డ్స్, సంతోషం ఓటీటీ అవార్డ్స్ 2025 కర్టెన్ రైజర్ ఈవెంట్ శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాత కేఎస్ రామారావు, కాజా సూర్యనారాయణ, నిర్మాత ఏడిద రాజా ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని 'సంతోషం' పాత్రికాధినేత సురేశ్ కొండేటికి శుభాకాంక్షలు అందించారు. ప్రతి ఏటా ఘనంగా జరిగే సంతోషం అవార్డుల వేడుక ఈ ఏడాది కూడా జనం మెచ్చేలా జరగాలని వారంతా ఆకాక్షించారు. 24ఏండ్లుగా అవార్డుల వేడుకను నిర్వహిస్తున్న ఏకైక మేగజైన్ 'సంతోషం'అని, సురేష్ కొండేటి ఎంతో కష్టానష్టాలకోర్చి ఈ పత్రికను ముందుకు తీసుకెళ్లడమే కాక, అవార్డు వేడుకలను కూడా అద్భుతంగా నిర్వహిస్తున్నారని మురళీమోహన్ కొనియాడారు. సురేశ్ కొండేటి మాట్లాడుతూ '35ఏండ్లుగా జర్నలిస్ట్‌గా ఉన్నాను. విలువలతో పత్రిక పెట్టి, పలువురు హర్షించేలా ముందుకెళ్తున్నాను. ఇక ముందు కూడా ఈ విలువలను వదులుకోను. పరిశ్రమ మెచ్చేలా వేడుక నిర్వహిస్తాం' అని సురేశ్ కొండేటి అన్నారు.

# దిండు మారితే కలత నిద్రే



శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఎక్కడికెళ్లినా తనతోపాటు ఓ దిండుని కూడా తీసుకెళ్తుంటారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారిన సందర్భాలు చాలా ఉన్నాయి. అసలు జాన్వీ తనతోపాటు దిండును తీసుకెళ్లడానికి ఏమైనా ప్రత్యేకమైన కారణాలున్నాయా? అనే అంశంపై పలు కథనాలు కూడా వెలువడ్డాయి. రీసెంట్‌గా ఈ విషయంపై జాన్వీ స్పందించారు. 'నాకు పిల్లో ఫోబియో ఉంది. నా షూటింగులు రకరకాల ప్రదేశాల్లో జరుగుతుంటాయి. ఒక్కోసారి నైట్ అక్కడే స్టే చేయాల్సొస్తుంది. అలాంటి సందర్భాల్లో ఏ దిండు పడితే ఆ దిండును తలకింద వేసుకొని పడుకోలేను. కేవలం నా దిండుపై పడుకుంటేనే నాకు నిద్ర వస్తుంది. దిండు మారితే ఇక ఆ రాత్రంతా కలత నిద్రే. అందుకే తోడుగా దిండు తీసుకెళ్తుంటా. ఈ ఫోబియా నా చిన్నప్పట్నుంచీ ఉంది. ఇందులోంచి బయట పడేందుకు చాలాసార్లు ప్రయత్నించా. ప్రయత్నించిన ప్రతిసారీ నిద్రకు దూరమయ్యా.' అంటూ వాపోయారు జాన్వీ కపూర్. ఇక ఈ స్టేట్‌మెంట్ విన్న నెటిజన్లు.. 'కొత్త దిండు కొనుక్కోవచ్చుగా?', 'నీ ప్రొడ్యూసర్లు కొత్త దిండ్లు కూడా కొనలేరా?' అంటూ కామెంట్లు పెట్టేస్తున్నారు.

# అందరు యాక్టర్లతో కలిసి కనిపిస్తా..!



కూలీలో నా పాత్ర అందరూ యాక్టర్లతో కలిసి సాగుతుంది. చాలా మంది స్టార్లున్న సినిమాలో భాగం కావడం, వారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా థ్రిల్లింగ్‌గా ఉందని చెప్పింది. అంతేకాదు కూలీ ఆసక్తికర కథనంపై ప్రశంసలు కురిపించింది. హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో ఆసక్తికరమైన కథలో కీలకంగా సాగేలా ఉండబోతుందన్నది. ఇక లోకేశ్ కనగరాజ్ ఇంటెన్స్ స్టోరీ టెల్లింగ్, తలైవా స్క్రీన్ ప్రెజెంటేషన్ కూలీని బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా నిలుపబోతున్నాయని ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెబుతున్నాయి. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో..



ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ఘాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫొటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# గ్రామీణ వికాసం బీజేపి తోనే సాధ్యం



–కరపత్రం విడుదల చేసిన బీజేపి నాయకులు..

**శంకరపట్నం:ఆగస్టు04(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో గ్రామీణ వికాసం బీజేపి తోనే సాధ్యం అనే సోమవారం కరపత్రాన్ని విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడుతూ,, గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని నెరవేర్చని హామీలు, అవినీతి విధానాలు అసమర్థ పాలన,అస్తవ్యస్త ఆర్థిక విధానాలు మరియు పేదల అణగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతుందని, తెలంగాణలో ఎలాంటి మార్పు రాలేదని ఎవరి బ్రతుకులు మారలేదని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అవినీతిని అరాచక పాలన పై ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,నాయకులు దొంగల రాములు,దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్,ఇనకొండ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




**నిజాంపేట్, ఆగస్టు4(మన వార్త ప్రతినిధి రాజు)**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎండోస్మెంట్ ల్యాండ్స్ , కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లి లోని కౌసల్య కాలనీ లో ల్యాండ్ కబ్జా మరియు గాజులరామారం లోని టి ఎస్ ఐ ఐ సి ల్యాండ్స్ , దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి, డి. పోచంపల్లి, కైసర్ నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్వాడీ కేంద్రం, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు మరియు నీటి సమస్య వంటి పలు సమస్యలపై వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సామూహిక శ్రీమంతాలు



**చిన్న శంకరంపేట ఆగష్టు 4 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరం మండల కేంద్రంలోని (గాంధీనగర్ అంగన్వాడి కేంద్రం) మూడవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ నాగరాణి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించమని, పుట్టిన గంటలోపే ముర్రుపాలు బిడ్డకు తాగించాలని, పుట్టిన నుండి 6 నెలల వరకు తల్లిపాలు బిడ్డకు అందించాలని, ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని అందించాలని ఆమె తెలిపారు, తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయనిహోఆమె సూచించారు.

# నలుగురు పేకాట రాయుల అరెస్ట్ ఒక ఇన్నోవా కారు ఐదు మొబైల్ ఫోన్ లు స్వాధీనం



**చిన్న శంకరంపేట ఆగష్టు 4(మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని గవ్వల పల్లి రైతు వేదిక వెనకాల పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆదివారం రాత్రి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు, పేకాట ఆడుతున్న ఏడుగురిలో 1 సంగయ్య పల్లి గ్రామానికి చెందిన గొల్ల బాబు, గబలపల్లి కోయమారి తండాకు చెందిన రామావత్ ప్రభాకర్, తూప్రాన్ పట్టణానికి చెందిన ఏదునంద, సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన శ్రీరామ్ వేణు లు నలుగురిని పట్టుకోగా మరో ముగ్గురు శెట్టిపల్లి గ్రామానికి చెందిన కుమార్,గవలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి శంకర్, గవ్వలపల్లి గ్రామానికి చెందిన మచ్కూరి కేశవులు, పరారీలో ఉన్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, వారి వద్ద నుండి ఒక ఇన్నోవా కారు రెండు ద్విచక్ర వాహనాలు ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నారాయణహోగౌడ్ తెలిపారు,

# మోడల్ స్కూల్ ను సందర్శించిన రాష్ట్రస్థాయి అధికారులు



**శంకరపట్నం:ఆగస్టు04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్) ను సందర్శన పరిశీలనలో భాగంగా కరీంనగర్ జిల్లా పరిశీలకుడు డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ తెలంగాణ అధికారి ఏ.కృష్ణా రావు,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డిలు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. సరిత ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా ప్రమాణాలు,సాధించిన విజయాలు,ప్రత్యేక కార్యక్రమాలపై పరిశీలన చేశారు. మోడల్ స్కూల్, మరియు వసతి గృహంలో గల వివిధ సౌకర్యాలను పరిశీలించారు. గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ప్రయోగశాలలు,ఫిజిక్స్ వాలా, ఖాన్ కాడమీ,తదితర విభాగాలను పరిశీలించడమే కాకుండా హాస్టల్ వసతులపై విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతులు, విద్యార్థులు చదువు నేర్చుకునే స్థాయిని పరిశీలించి పాఠశాలలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి వీ. సరిత అబ్జర్వర్లకు అవసరమైన అన్ని రిజిస్టర్లు,రికార్డులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి ఆగం కావద్దు...



–సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి..

**ఇల్లంతకుంట ఆగస్టు 04 (మన వార్త ప్రతిని):** జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు సోమవారం ఇల్లంతకుంట మండలంలోని జవారిపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా "మీ కోసం" కార్యక్రమాన్ని ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా,సిరిసిల్ల రూరల్ సీఐ మొగలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,యువత ఆన్లైన్ బెట్టింగ్ మరియు గేమింగ్ యాప్స్ వల్ల తాము అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,అప్పులు చేసి డబ్బులు పోగొట్టుకుని చివరకు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు తరచూ ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ గేమ్స్ వల్ల కూడా భారీగా నష్టపోతున్న యువతను చూస్తే దీనికి వ్యతిరేకంగా స్పష్టమైన అవగాహన అవసరమని అన్నారు. ఇలాంటి బెట్టింగ్ మరియు గేమింగ్లకు దూరంగా ఉండాల్సిన బాధ్యత యువతపై ఉంది అని సీఐ మొగిలి అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇలాంటి యాప్స్ వైపు మొగ్గు చూపకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జవారిపేట గ్రామంలో ఈ యాప్స్ వాడకానికి సంబంధించిన సమాచారం తమ దృష్టికి వచ్చినందున,ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని,ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగావకాశాలు వినియోగించుకోవాలని సీఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ నూతన ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు




**దుబ్బాక ఆగష్టు 4 మనవార్త ప్రతినిధి బి భూషణంగౌడ్**
రాయపోల్ పోలీస్ స్టేషన్ నూతన పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై మానసను సోమవారం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిందం శశికాంత్ మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి పాపని ఆంజనేయులు మండల యువజన అధ్యక్షులు కొంగరి దయాకరు ఇంద్రకరణ్ మండల జనరల్ సెక్రెటరీ , అనిల్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వీర రెడ్డి పల్లి గ్రామ అధ్యక్షుడు,గుండారం నరసింహులు ఎర్ర కుమ్మరి స్వామి దుర్గాప్రసాద్ నీరుడి నరేష్ యాదగిరి ఆత్మ కమిటీ డైరెక్టర్ జానకి గౌడ్ ల తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

# అల్వాల్ లో దొంగల బృందం అరెస్టు రూ.లక్షల్లో విలువైన ఆస్తులు స్వాధీనం...

మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 మన వార్తా ప్రతినిధి అంతోని : అల్వాల్ సర్కిల్ లోని అంజనాపూరి కాలనీ, మచ్చ బొల్లారం, అల్వాల్ లోని ఒక ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి నగలు, నగదు దోచుకున్న దొంగల బృందాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనలో 26 తులాల బంగారు నగలు, 20 గ్రాముల వెండి వస్తువులు, రూ. 50,000 నగదు, మొబైల్ ఫోన్లు మరియు పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదుదారు కుంబాల సుషాంత్ ఇచ్చిన పిర్యాదు మేరకు అల్వాల్ పోలీసులు %జతీ.చీశీ.793/2025 ఖ/హ 33 (4), 305 దీచీ% కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 03.08.2025 నాటికి సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుల వివరాలు 1. సయ్యద్ సోహెల్ 22 ఏళ్లు, పెయింటింగ్ వర్క్, చందరాయణగుట్ట, హైదరాబాద్ 2. మొహ్ద మోషిన్ 25 ఏళ్లు, పెయింటింగ్ వర్క్, రాజేంద్రనగర్ 3. మొహ్ద సమీర్ 26 ఏళ్లు, ఏసీ టెక్నీషియన్, రాజేంద్రనగర్ 4. షేక్ సైఫుల్ (26 ఏళ్లు, బంగారు పనివాడు, సదాశివపేట, సంగారెడ్డి జిల్లా రిసీవర్ నిందితుల నేరచరిత్ర సయ్యద్ సోహెల్ ఇంతకుముందు మల్కాజ్గిరి, నాచారం, చందానగర్, హైదరనగర్, కర్ణాటక మరియు వేపర్ పిఎస్ పరిధుల్లో 22 కేసులు. మొహ్ద మోషిన్ గుంటకల్ జిఆర్ పిఎస్ హైదరనగర్, కర్ణాటక మరియు వేపర్ పిఎస్ పరిధుల్లో 5 కేసులు. మొహ్ద సమీర్ ఈ దొంగతనంలో భాగస్వామి. ముగ్గురు కలిసి 29.07.2025న రాత్రి, ఇనుప రాడ్ సహాయంతో ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేశారు. గ్యాంగ్ నేరాల రికార్డు గత 3 నెలల్లో 13 కేసులు అల్వాల్, ఆమీర్పేట్, అంబర్పేట్, నాచారం, సికింద్రాబాద్ పరిధుల్లో 9 దొంగతనాలు తిరుమలగిరి పరిధిలో 1 కేసు వర్ధన్నపేట్ లో 1 కేసు వరంగల్ పరిధిలో 1 స్నాచింగ్ కేసు తాజా అంజనాపురి కాలనీ దొంగతనం స్వాధీనం చేసుకున్న వస్తువులు వెండి వినాయక విగ్రహం 4 వెండి మేత్తలు రూ. 50,000 నగదు పల్సర్ బైక్ ఇనుప రాడ్ 5 సెల్ఫోన్లు నిందితులను కోర్టుకు తరలించగా, ఈ గ్యాంగ్ నేరాల వెనుక ఉన్న పూర్తి నెట్వర్క్పై దర్యాప్తు కొనసాగుతోందని అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.